TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 137 | శుక్రవారం 25 సెప్టెంబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

సాహిల్ తల్లిదండ్రులకు రాహుల్ గాంధీ

ఫోన్.. అండగా ఉంటానని భరోసా..

ఐఐటీ విద్యార్థి సాహిల్ వాకోడే మృతిపై దర్యాప్తు కొనసాగుతున్న వేళ.. బాధిత కుటుంబ సభ్యులకు ఫోన్ చేశారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. న్యాయం కోసం సాహిల్ తల్లిదండ్రులు చేస్తున్న ప్రయత్నాలకు అన్నివిధాలా తోడుగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు.

యమునా ఎక్స్‌ప్రెస్‌వే బస్సు ప్రమాదం..

ఎఫ్ఐఆర్‌లో కీలక విషయాలు..

ఉత్తర్‌ప్రదేశ్‌లో ఇవాళ (గురువారం) తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై బస్సు ప్రమాదానికి గురై తొమ్మిది మంది మృతిచెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన ఢిల్లీలోని కాశ్మీర్ గేట్ నుంచి ఆగ్రాకు వెళ్తుండగా జేవర్ సమీపంలో చోటుచేసుకుంది. అయితే, ఈ ప్రమాదానికి సంబంధించి పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయగా.. కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి.

సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్ ద్వంద్వ

2 లో..

వైఖరికి చెంపపెట్టు

దానం నాగేందర్ ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటిస్తూ జారీ చేసిన తెలంగాణ హైకోర్టు ఆదేశాలను సుప్రీంకోర్టు సమర్థించింది. సుప్రీంకోర్టు తీర్పును బీఆర్ఎస్ నేతలు స్వాగతిస్తున్నారు. దీనిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు. గురువారం ఆయన తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందిస్తూ.. 'దానం నాగేందర్ అనర్హతపై సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్ ద్వంద్వ వైఖరికి చెంపపెట్టు. దానం నాగేందర్ అనర్హతను సమర్థిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు.. రాజ్యాంగ పరిరక్షణ గురించి పదే పదే మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని ప్రశ్నిస్తోంది'.'రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా "సంవిధాన్ బచావో" అంటూ రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడుతున్నారు.

'ఎన్నికలకు సిద్ధం అవుతా'..

సుప్రీం తీర్పును గౌరవిస్తున్నానన్న దానం

న్యాయపోరాటం చట్టపరంగానే చేశానని వెల్లడి

ఖైరతాబాద్ ఉప ఎన్నికకు సిద్ధమని ప్రకటన

ప్రజల ఆశీర్వాదం కోరతానన్న దానం

ఖైరతాబాద్ ఉప ఎన్నికకు మార్గం సుగమం

మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ సుప్రీంకోర్టు తీర్పుపై స్పందించారు. అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సంపూర్ణంగా గౌరవిస్తున్నానని తెలిపారు. చట్టపరమైన ప్రక్రియ పట్ల ఉన్న గౌరవంతోనే తాను న్యాయపోరాటం చేశానని చెప్పారు. ఇక తన భవిష్యత్తును ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుంటానని స్పష్టం చేశారు. "కోర్టు తీర్పు ఇలా వస్తుందని ముందే ఊహించాను. అయితే రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ నిబంధనల ప్రకారం కొంత ఊరట లభిస్తుందని భావించాను.

2

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు అభిజీత్ దీప్కే అల్టిమేటమ్.. 48 గంటల్లో రాజీనామా చేయకపోతే..

కాక్రోచ్ జనతాపార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై (జజుజ +ఝఅవంష్ట్ర ఖబఝుతీ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత దేశప్రజాస్వామ్యానికి సీఈసీ అతిపెద్ద ముప్పుగా మారారని అన్నారు. తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే 48 గంటల్లోగా ఆయన రాజీనామా చేయకపోతే దేశవ్యాప్త నిరసనలకు తెరతీస్తామని అల్టిమేటమ్ జారీ చేశారు.

ఫిరాయింపు రాజకీయాలకు

చరమగీతం పాడాలి: బండి సంజయ్

తాజా రాజకీయ పరిణామాలు, ముఖ్యంగా ఫిరాయింపుల రాజకీయాలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఒక పార్టీ గుర్తుపై గెలిచి, మరో పార్టీలోకి ఫిరాయించడం నైతికతకే మచ్చ అని ఆయన మండిపడ్డారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడినప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలకు సిగ్గు రాలేదని, ఆయా రామ్, గయా రామ్ సంస్కృతిని ప్రోత్సహిస్తూ ప్రజాస్వామ్యాన్ని 2 అపహాస్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

2

ఎల్‌పీజీ వినియోగ దారులకు ఊరట

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధం కారణంగా ఈ ఏడాది మార్చి నుంచి గ్యాస్ సిలిండర్ల రీఫిల్ బుకింగ్‌లపై కేంద్ర ప్రభుత్వం అంక్షలు విధించింది. దీంతో పట్టణాలు, గ్రామాల్లో ప్రజలు గ్యాస్‌ను పొదుపుగా వినియోగించారు.

ఆ భయంకర సాఫ్ట్‌వేర్‌ని రద్దు

చేయండి.. ఈసీఐనెట్ యాప్‌పై శశిథరూర్

ఓటరు జాబితాలో కొత్త ఓటర్ల పేర్లను కలపడం, పాత ఓటర్ల పేర్లను తొలగించడం వంటివి చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మెడ చుట్టూ మరో ఉచ్చు బిగుసుకోనుంది. ఎన్నికల సంఘం సాఫ్ట్‌వేర్ ఈసీఐనెట్ యాప్‌ను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎంపీ శశిథరూర్ కోరారు. కాగా.. ఓటరు జాబితాలను ప్రక్షాళించేందుకు ఆ జాబితాకు సంబంధించిన ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ను ఎన్నికల సంఘం నిరుడు ప్రారంభించిన విషయం తెలిసిందే.

2

మీర్పేట్‌లో బస్సులో భారీ అగ్నిప్రమాదం

హైదరాబాద్

హైదరాబాద్ మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో బస్సులో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. నాగోల్కు చెందిన శ్రీ మహాలక్ష్మి రియల్ ఎస్టేట్కు చెందిన సుమారు 150 మంది గణేష్ విగ్రహ నిమజ్జనం, దర్శనం కోసం మూడు బస్సుల్లో శ్రీశైలం బయలుదేరారు. రాత్రి సుమారు 2 గంటల సమయంలో గాయత్రి నగర్ సమీపంలోని హెచ్పీ పెట్రోల్ బంక్ వద్ద రెండు బస్సుల్లో డీజిల్ పోస్తుండగా.. ప్రధాన రహదారిపై నిలిపి ఉన్న ూ 15 ు 8558 నంబర్ శ్రీ లక్ష్మి నరసింహ ట్రావెల్స్ బస్సులో కుడివైపు ఇంజిన్ భాగం నుంచి అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. మంటలను గమనించిన డ్రైవర్ వెంటనే బస్సు దిగి ప్రయాణికులను అప్రమత్తం చేయడంతో.. అందరూ సురక్షితంగా బయటకు వచ్చారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం లేదా గాయాలు సంభవించలేదు.

2

రైతుల పేరుతో రాజకీయం చేస్తున్న బీఆర్ఎస్

సాహిల్ తల్లిదండ్రులకు రాహుల్ గాంధీ ఫోన్.. అండగా ఉంటానని భరోసా..

ఇంటర్నెట్ డెస్క్:

ఐఐటీ విద్యార్థి సాహిల్ వాకోడే మృతిపై దర్యాప్తు కొనసాగుతున్న వేళ.. బాధిత కుటుంబ సభ్యులకు ఫోన్ చేశారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. న్యాయం కోసం సాహిల్ తల్లిదండ్రులు చేస్తున్న ప్రయత్నాలకు అన్నివిధాలా తోడుగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. సుమారు 17 నిమిషాల పాటు సాగిన ఈ వీడియో కాల్ సంభాషణలో.. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని, అవసరమైన మేర సహాయ సహకారాలు అందిస్తానని రాహుల్ చెప్పినట్టు కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. ఆ సమయంలో నేషనల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉదయ్ భాను చిబ్, మహారాష్ట్ర కాంగ్రెస్ నేత శివరాజ్ మోరేలు మహారాష్ట్రలో సాహిల్ తల్లిదండ్రుల వద్ద ఉన్నట్లు తెలుస్తోంది.మరోవైపు.. సాహిల్ మృతి ఘటనపై న్యాయం కోరుతూ అతడి తల్లిదండ్రులు నిరసనకు సిద్ధమయ్యారు. తమ కుమారుడు కుల వివక్ష సంబంధిత వ్యాఖ్యలు, వేధింపుల గురించి తమతో చెప్పాడని వారు ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలను ఐఐటీ బాంబే ఖండించింది. ఎస్సీ, ఎస్టీ సెల్‌కూ ఈ విషయమై ఎలాంటి ఫిర్యాదు అందలేదని, ఈ అంశాలపై దర్యాప్తు కొనసాగుతోందని తెలిపింది.

యమునా ఎక్స్‌ప్రెస్‌వే బస్సు ప్రమాదం.. ఎఫ్ఐఆర్‌లో కీలక విషయాలు..

నోయిడా:

ఉత్తర్‌ప్రదేశ్‌లో ఇవాళ (గురువారం) తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై బస్సు ప్రమాదానికి గురై తొమ్మిది మంది మృతిచెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన ఢిల్లీలోని కాశ్మీర్ గేట్ నుంచి ఆగ్రాకు వెళ్తుండగా జేవర్ సమీపంలో చోటుచేసుకుంది. అయితే, ఈ ప్రమాదానికి సంబంధించి పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయగా.. కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. డ్రైవర్, కండక్టర్ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగినట్లు ఎఫ్ఐఆర్ ద్వారా తెలుస్తోంది.ఎఫ్ఐఆర్ వివరాల ప్రకారం.. గురువారం తెల్లవారుజామున రాజ్ కల్పనా ట్రావెల్స్‌కు చెందిన బస్సు ప్రమాదానికి గురైంది. ఈ బస్సు ఢిల్లీలోని కాశ్మీర్ గేట్ నుంచి ఆగ్రాకు వెళ్తోంది. ఈ సమయంలో సుమారు 30 నుంచి 35 మంది ప్రయాణికులు ఉన్నారు. బస్సు 33 కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత ఏదో కాలిపోతున్న వాసన వస్తోందని డ్రైవర్, కండక్టర్‌కు ప్రయాణికులు తెలిపారు. అయినప్పటికీ వారు వాహనాన్ని వెంటనే ఆపలేదు. కాసేపటికే డ్రైవర్ సీటు సమీపం నుంచి మంటలు రావడం కనిపించిందని ఎఫ్ఐఆర్ ద్వారా తెలుస్తోంది. అయితే, మంటలు వ్యాపించడంతో ప్రయాణికులు కేకలు వేశారు. 'మీరు చనిపోయినా నాకు పర్వాలేదు, నేను బస్సును ఆపను' అని వారితో బస్సు డ్రైవర్ చెప్పినట్లు ఎఫ్ఐఆర్‌లో నమోదైంది. బస్సు మొత్తం పొగ, మంటలు వ్యాపించడంతో పలువురు ప్రయాణికులు లోపల చిక్కుకుపోయారు. మరికొంతమంది బస్సు నుంచి దూకి ప్రాణాలు కాపాడుకున్నారు.అయితే, ప్రమాదానికి ముందు డ్రైవర్, క్లీనర్ ఇద్దరూ బస్సులో సిగరెట్ తాగుతున్నారని ఎఫ్ఐఆర్ ప్రకారం తెలుస్తోంది. బస్సులో పొగ తాగవద్దని వారిని ప్రయాణికులు వారించారు. అయినా డ్రైవర్, కండక్టర్ నవ్వుతూ వారిని నిశ్శబ్దంగా ఉండమని బెదిరించారు. కొద్దిసేపటికే మంటలు బస్సు మొత్తాన్ని చుట్టుముట్టడంతో పెను ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. దీనిపై ప్రధాని నరేంద్ర మోదీ, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్ ద్వంద్వ వైఖరికి చెంపపెట్టు: హరీశ్ రావు

హైదరాబాద్,

: దానం నాగేందర్ ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటిస్తూ జారీ చేసిన తెలంగాణ హైకోర్టు ఆదేశాలను సుప్రీంకోర్టు సమర్థించింది. సుప్రీంకోర్టు తీర్పును బీఆర్ఎస్ నేతలు స్వాగతిస్తున్నారు. దీనిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు. గురువారం ఆయన తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందిస్తూ.. 'దానం నాగేందర్ అనర్హతపై సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్ ద్వంద్వ వైఖరికి చెంపపెట్టు. దానం నాగేందర్ అనర్హతను సమర్థిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు.. రాజ్యాంగ పరిరక్షణ గురించి పదే పదే మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని ప్రశ్నిస్తోంది'.'రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా "సంవిధాన్ బచావో" అంటూ రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడుతున్నారు. ఇప్పుడు ఆ మాటలను ఆచరణలో చూపించాల్సిన సమయం వచ్చింది. రాజ్యాంగంపై రాహుల్ గాంధీకి నిజమైన నిబద్ధత ఉంటే.. కాంగ్రెస్‌లోకి పార్టీ ఫిరాయించిన మిగతా ఎమ్మెల్యేలతో కూడా రాజీనామా చేయించి, ప్రజల తీర్పు కోరాలని ఆయన డిమాండ్ చేయాలి'.'ఢిల్లీలో రాజ్యాంగ నైతికత గురించి మాట్లాడుతున్న రాహుల్ గాంధీ.. తెలంగాణలో తమ పార్టీ అనుసరిస్తున్న ఫిరాయింపుల రాజకీయాలపై ఎందుకు మౌనం వహిస్తున్నారు?. "సంవిధాన్ బచావో" అనేది కేవలం రాజకీయ నినాదమా? లేక నిజమైన రాజ్యాంగ నిబద్ధతా? రాహుల్ గాంధీ స్పష్టం చేయాలి. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి, తిరిగి ప్రజాక్షేత్రంలోకి పంపాలి' అని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి హరీశ్ రావు స్పష్టం చేశారు.

ఫిరాయింపు రాజకీయాలకు చరమగీతం పాడాలి: బండి సంజయ్

హైదరాబాద్,

తాజా రాజకీయ పరిణామాలు, ముఖ్యంగా ఫిరాయింపుల రాజకీయాలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఒక పార్టీ గుర్తుపై గెలిచి, మరో పార్టీలోకి ఫిరాయించడం నైతికతకే మచ్చ అని ఆయన మండిపడ్డారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడినప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలకు సిగ్గు రాలేదని, ఆయా రామ్, గయా రామ్ సంస్కృతిని ప్రోత్సహిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. దానం నాగేందర్ వ్యవహారంలో వాస్తవాలను కప్పిపుచ్చి కొన్ని మీడియా సంస్థలు తీర్పును వక్రీకరిస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిరాయింపుల రాజకీయాలను సమర్థిస్తూ ఎవరికి వారే తమ విజయంగా చెప్పుకోవడం వారి అవకాశవాద రాజకీయాలకు నిదర్శనమని, ఈ తీర్పు ఆ రెండు పార్టీలకు చెంపపెట్టు వంటిదని స్పష్టం చేశారు.ఈ అనైతిక రాజకీయాలకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని బండి సంజయ్ పిలుపునిచ్చారు. ఖైరతాబాద్‌లో ఉప ఎన్నిక అనివార్యమని, నైతికతను మంటకలిపిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఆ ఎన్నికల్లో పోటీ చేసే అర్హతే లేదని తేల్చిచెప్పారు. హిందూ బంధువులు, ప్రజలంతా ఏకమై ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న ఈ రెండు పార్టీలను రాజకీయంగా నిమజ్జనం చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఏ రాజకీయ పార్టీ కూడా ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడకుండా ప్రజలే గట్టి గుణపాఠం చెప్పాలని, ఈ ఎన్నికల ద్వారా అలాంటి బలమైన సంకేతాలను పంపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

'ఎన్నికలకు సిద్ధం అవుతా'..

సుప్రీం తీర్పును గౌరవిస్తున్నానన్న దానం

న్యాయపోరాటం చట్టపరంగానే చేశానని వెల్లడి

ఖైరతాబాద్ ఉప ఎన్నికకు సిద్ధమని ప్రకటన

ప్రజల ఆశీర్వాదం కోరతానన్న దానం

ఖైరతాబాద్ ఉప ఎన్నికకు మార్గం సుగమం

ఖైరతాబాద్

మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ సుప్రీంకోర్టు తీర్పుపై స్పందించారు. అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సంపూర్ణంగా గౌరవిస్తున్నానని తెలిపారు. చట్టపరమైన ప్రక్రియ పట్ల ఉన్న గౌరవంతోనే తాను న్యాయపోరాటం చేశానని చెప్పారు. ఇక తన భవిష్యత్తును ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుంటానని స్పష్టం చేశారు. "కోర్టు తీర్పు ఇలా వస్తుందని ముందే ఊహించాను. అయితే రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ నిబంధనల ప్రకారం కొంత ఊరట లభిస్తుందని భావించాను. అందుకే చట్టపరంగా చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేశాను" అని దానం నాగేందర్ పేర్కొన్నారు.ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైన నేపథ్యంలో తాను సిద్ధంగా ఉన్నట్లు దానం తెలిపారు. ఖైరతాబాద్ ప్రజలతో తనకు దశాబ్దాలుగా అనుబంధం ఉందన్నారు. నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడూ వారికి అండగా ఉన్నానని చెప్పారు. రాబోయే ఉప ఎన్నికల్లో ప్రజల్లోకి వెళ్లి వారి ఆశీర్వాదం కోరతానన్నారు. ప్రజల మద్దతు తనకే ఉంటుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో దానం నాగేందర్ బీఆర్ఎస్ తరఫున ఖైరతాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. దీనిపై దాఖలైన అనర్హత పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు ఆయనను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటించి ఖైరతాబాద్ సీటు ఖాళీ అయినట్లు పేర్కొంది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. నేడు అత్యున్నత న్యాయస్థానం ఆయన పిటిషన్‌ను కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సమర్థించింది. దీంతో ఖైరతాబాద్‌లో ఉప ఎన్నికకు మార్గం ఏర్పడింది.

ఎల్‌పీజీ వినియోగదారులకు ఊరట

వాంకిడి (ఆదిలాబాద్):

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధం కారణంగా ఈ ఏడాది మార్చి నుంచి గ్యాస్ సిలిండర్ల రీఫిల్ బుకింగ్‌లపై కేంద్ర ప్రభుత్వం అంక్షలు విధించింది. దీంతో పట్టణాలు, గ్రామాల్లో ప్రజలు గ్యాస్‌ను పొదుపుగా వినియోగించారు. ఒక సిలిండర్ బుక్ చేసిన తరువాత మళ్లీ తీసుకోవాలంటే పట్టణ ప్రాంతాల్లో 35, గ్రామీణ ప్రాంతాల వారు 45 రోజులు ఆగేవారు. ప్రస్తుతం గ్యాస్ సరఫరా మెరుగుపడడంతో ఆంక్షలను సడలించారు.25 రోజులకే సిలిండర్ బుక్ చేసుకునే అవకాశం కల్పించింది. దీంతో వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 25 రోజులకు సిలిండర్ బుక్ చేసుకునే అవకాశం కల్పించడంతో గ్యాస్ గోదాముల వద్ద రద్దీ బాగా తగ్గింది. 45 రోజులకు బుకింగ్ చేసుకోవాలని ఆంక్షలు ఉన్నప్పుడు సిలిండర్ రీఫిల్ కోసం గోదాముల వద్ద వినియోగదారులు బారులు తీరేవారు. ప్రస్తుతం మళ్లీ పూర్వపు పరిస్థితులు నెలకొనడంతో వనియోగదారులు ఊపిరి పీల్చుకుంటున్నారు.

కొత్త కనెక్షన్ల కోసం..

కొత్త గ్యాస్ కనెక్షన్ల మంజూరు నిలిచి పోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కొత్త గ్యాస్ కనెక్షన్ల జారీపై కేంద్ర ప్రభుత్వం అనధికారికంగా నిషేధం అమలు చేస్తోంది. గత మార్చి నుంచి ఏజెన్సీలు, కొత్త కనెక్షన్లు ఇవ్వడం లేదు. దీంతో గ్యాస్ కనెక్షన్ ఇప్పటి వరకు లేని వారు, కొత్తగా పెళ్లయిన జంటలు, వేరు కాపురాలు పెట్టిన వారు, జీవనో పాధి కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు కొత్త గ్యాస్ కనెక్షన్ల కోసం ఎదురు చూస్తున్నారు. ఇంధన దిగుమతి సరిగా లేకపోవడంతో కొత్త గ్యాస్ కనెక్షన్ల మంజూరును కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది.ప్రస్తుత పరిస్థితుల్లో కొత్త కనెక్షన్లు మంజూరు చేస్తే సంక్షోభం మరింత పెరుగుతుందని భావించిన కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. జిల్లాలోని 12 గ్యాస్ ఏజెన్సీల్లో 1,41,212 గృహ అవసర కనెక్షన్లు ఉన్నాయి. ప్రతి నెల 52 వేల సిలిండర్లు సరఫరా చేస్తున్నారు. కాగజ్‌నగర్‌లోని ఏజెన్సీల్లో 17 వేలు, ఆసిఫాబాద్‌లో 8 వేలు, కౌటాలలో 6 వేలు సరఫరా అవతున్నాయి. కొత్త కనెక్షన్లు జారీ చేస్తే ఎంతో మందికి ప్రయోజనం కలుగుతుంది.

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు అభిజీత్ దీప్కే అల్టిమేటమ్.. 48 గంటల్లో రాజీనామా చేయకపోతే..

కాక్రోచ్ జనతాపార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే (ూఎష్ట్రఱయవవ్ ఇఱజూఎవ) చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై (జజుజ +ఋఅవంష్ట్ర ఖబఋతీ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత దేశప్రజాస్వామ్యానికి సీఈసీ అతిపెద్ద ముప్పుగా మారారని అన్నారు. తక్షణం రాజీనామా (=వంఱస్త్రఅఞఱశీఅ) చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే 48 గంటల్లోగా ఆయన రాజీనామా చేయకపోతే దేశవ్యాప్త నిరసనలకు తెరతీస్తామని అల్టిమేటమ్ జారీ చేశారు.సర్ ప్రక్రియకు సంబంధించి ఇతర ఎన్నికల కమిషనర్ల అభ్యంతరాలను పక్కన పెట్టి సీఈసీ ముందుకెళ్లినట్టు వెలుగులోకి రావడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. ఓటర్ల తొలగింపు, తిరిగి చేర్చే విధానంపై ఈసీలు సుఖ్‌బీర్ సంధూ, వివేక్ జోషి అభ్యంతరాలను పక్కనపెట్టారన్న ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజా పత్రికా సమావేశంలో అభిజీత్ దీప్కే సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై మండిపడ్డారు. ఈ ఉదంతాలు ప్రధాన ఎన్నికల కమిషనర్ దేశంలోనే అతిపెద్ద దేశద్రోహి అని నిరూపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య సూత్రాలకు వ్యతిరేకంగా కేంద్ర ఎన్నికల కమిషనర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.జ్ఞానేశ్ కుమార్ సీఈసీగా బాధ్యతలు చేపట్టినప్పటి నాటి నుంచీ దేశవ్యాప్తంగా దాదాపు 13 కోట్లకు పైగా ఓట్లను (మొత్తం ఓటర్లలో సుమారు 12.4% నుండి 14%) రద్దు చేశారని, ఇది రాజ్యాంగ విరుద్ధమని అభిజీత్ దీప్కే అన్నారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో అధికార చీణూ, ప్రతిపక్ష కూటమి మధ్య గెలుపోటముల వ్యత్యాసం కేవలం 2% మాత్రమే ఉందని గుర్తు చేశారు. ఆ తేడాను ప్రభావితం చేయడానికే ఈ స్థాయిలో ఓట్లు తొలగించారా అని ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు.బీజేపీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవచ్చనే భయంతోనే ప్రాంతీయ శక్తులను బలహీనపరిచేందుకు ఈ వ్యూహం పన్నారని ఆరోపించారు. పశ్చిమబెంగాల్లో మమత బెనర్జీ నియోజకవర్గాల నుంచి ఓట్లు తొలగించడం ఆమె ఓటమికి కారణమైంది చెప్పారు. సుమారు 1,00,000 ఓట్లు తొలగించటం తమిళనాడు ఎం.కె. స్టాలిన్ ఓటమికి దారితీసిందని అన్నారు. ఢిల్లీలో కూడా ఇదే జరిగిందని చెప్పారు. ప్రతిపక్ష నేతలను దెబ్బతీసేలా ఓట్ల తొలగింపులు జరుగుతుంటే, దానిని స్వేచ్ఛాయుతమైన, నిష్పాక్షికమైన ఎన్నికలు అని ఎలా అంటారని అభిజీత్ దీప్కే ప్రశ్నించారు. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా విషయంలో తాము వెనక్కు తగ్గేదే లేదని తేల్చి చెప్పారు.

ఉద్యమకారులకు 250 గజాల స్థలం బిఆర్ఎస్ పార్టీ ఇవ్వాలి: డాక్టర్ పిడమర్తి రవి

అక్రమంగా సంపాదించిన ఆస్తులు ఉద్యమకారులకు పంచాలి

మహబూబ్నగర్: తెలంగాణ ఉద్యమకారులకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు వారి కుటుంబ సంపాదించిన అక్రమ ఆస్తులు పంచుతూ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు ఈరోజు పాలమూరు యూనివర్సిటీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు ఏర్పాటు చేసిన సమావేశానికి ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ కోదండరాం రాములు నాయక్ జితేందర్ రెడ్డి గారితో పాటు హాజరైన పిడమర్తి రవి మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబం అక్రమంగా వేల ఎకరాలు దోచుకుందనే వాళ్లు అక్రమంగా సంపాదించిన భూములను ఉద్యమకారులకు పంచిపెట్టాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో కేసీఆర్ మరియు వారి కుటుంబాన్ని తెలంగాణ ప్రజలు ఎవరు నమ్మరని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల కు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని డాక్టర్ రవి గారు అన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు లక్షలాదిమంది ఓటర్లను చైతన్యపరిచే వ్యక్తులుగా ఉంటారని తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రజా ప్రభుత్వంలో సముచిత గుర్తింపు గౌరవం వస్తుందని ప్రగాఢ నమ్మకంతో ఉన్నానని పిడమర్తి రవి అన్నారు. ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఉద్యమకారులకు గుర్తింపు కార్డు బస్సు పాసు అదేవిధంగా 20050 గజాల స్థలం మరియు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తానని హామీ ఇవ్వడం హర్షించదగ్గ విషయమని ఉద్యమకారులకు ప్రజా ప్రభుత్వంలో గుర్తింపు గౌరవం దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లి దశ తెలంగాణ ఉద్యమకారులు ఎండి అన్వర్, నిజ్జన రమేష్, ఎండి రహీం, బుర్ర సురేష్, గడ్డమీది గోపాలకృష్ణ,బోరెల్లి సురేష్, మిట్ట యాదయ్య, దినేష్, కృష్ణ, పోలే నరేందర్, పాలమూరు యూనివర్సిటీ ఉద్యమకారులు అప్పటి ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

ఆ భయంకర సాఫ్ట్‌వేర్‌ని రద్దు చేయండి.. ఈసీఐనెట్ యాప్‌పై శశిథరూర్

ఇంటర్‌నెట్ డెస్క్:

ఓటరు జాబితాలో కొత్త ఓటర్ల పేర్లను కలపడం, పాత ఓటర్ల పేర్లను తొలగించడం వంటివి చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మెడ చుట్టూ మరో ఉచ్చు బిగుసుకోనుంది. ఎన్నికల సంఘం సాఫ్ట్‌వేర్ ఈసీఐనెట్ యాప్‌ను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎంపీ శశిథరూర్ కోరారు. కాగా.. ఓటరు జాబితాలను ప్రక్షాళించేందుకు ఆ జాబితాకు సంబంధించిన ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ను ఎన్నికల సంఘం నిరుడు ప్రారంభించిన విషయం తెలిసిందే. తర్వాత ఈ ఏడాది జనవరిలో ఈసీఐనెట్ అనే యాప్‌ను ఎన్నికల సంఘం ప్రారంభించింది.

దళిత ఆత్మగౌరవంపై మాట్లాడే ముందు ఎర్రవల్లి ఘటనపై సమాధానం చెప్పాలి - - హెచ్.ఆర్. మోహన్

ఎర్రవల్లి ఘటనలో దళితులు ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపిన అనంతరం వారు నడిచిన రోడ్డును శుద్ధి చేశారనే ఆరోపణలు రావడం దళిత సమాజాన్ని తీవ్రంగా కలచివేసింది. ఇలాంటి ఘటనపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు తన రాజకీయ భాగస్వాముల వైఖరిపై స్పష్టంగా స్పందించాలి.

2014--2023 మధ్య బీఆర్ఎస్ పాలనను విమర్శించిన ఆయన, 2024లో అదే బీఆర్ఎస్‌లో చేరి ఇప్పుడు కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం నేపథ్యంలో దళిత ఆత్మగౌరవం, రాజ్యాంగ హక్కుల విషయంలో ఆయన వైఖరి ఏమిటో ప్రజలకు చెప్పాలి.

దళితుల గౌరవం ఏ పార్టీకి, ఏ నాయకుడికి తాకట్టు కాదు. దళితుల ఆత్మగౌరవాన్ని రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించకుండా, ఎర్రవల్లి ఘటనపై స్పష్టమైన సమాధానం చెప్పాలి.

దళిత ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టే రాజకీయాలకు ఖబడ్దార్!

-- హెచ్.ఆర్. మోహన్

అధికార ప్రతినిధి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం

శ్రీ జ్ఞానేష్ కుమార్ అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా నిరసన

ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మోత రోహిత్ గారి ఆధ్వర్యంలో

ూ×=, ఫారం-6లో మార్పులు, ఓటర్ల చేర్పులు మరియు తొలగింపులు, ఓటర్ల డేటా కేంద్రీకరణ వంటి అంశాలపై ఎన్నికల సంఘంలో వ్యక్తమైన ఆందోళనలకు నిరసనగా ఈరోజు ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుండి ఎన్నికల సంఘం కార్యాలయం వరకు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాము.

ఎన్నికల కమిషన్‌లోని ఇద్దరు ఎన్నికల కమిషనర్లు తమకు తెలియకుండా కొన్ని నిర్ణయాలు తీసుకున్నారనే అంశాలతో సహా 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు సమాచారం ఉంది.ఏవైనా చట్టవిరుద్ధ చర్యలు లేదా తప్పిదాలు జరిగినట్లు విచారణలో తేలితే, జజుజ శ్రీ జ్ఞానేష్ కుమార్‌పై చట్ట ప్రకారం పారదర్శక దర్యాప్తు జరిపి, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాము.ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంక్షేమ మరియు అభివృద్ధి సలహాదారు శ్రీ వి. హనుమంతరావు గారు, ఙజజ అధ్యక్షులు శ్రీ మోతా రోహిత్ గారు, ఖైరతాబాద్ ఙజజ షెడ్యూల్డ్ క్యాస్ట్ డిపార్ట్‌మెంట్ చైర్మన్ శ్రీ బైండ్ల శ్రీనివాస్ గారు మరియు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

శ్రీ బైండ్ల శ్రీనివాస్

చైర్మన్

ఙజజ ఖైరతాబాద్ షెడ్యూల్డ్ క్యాస్ట్ డిపార్ట్‌మెంట్

జూరాల ఆయకట్టుకు వారాబందీతో సాగునీరు

రైతులను కాపాడుకునే బాధ్యత ప్రజా ప్రభుత్వానిదే

జిల్లాలో ఒక్క ఎకరా కూడా ఎండనివ్వం: మంత్రి వాకిటి శ్రీహరి

జూరాల ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు వారాబందీ విధానంలో సాగునీటిని అందిస్తామని రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక, మత్స్య,యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. రైతులకు సాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు

తీసుకుంటుందని, జిల్లాలో ఒక్క ఎకరా కూడా ఎండిపోకుండా చూస్తామని తెలిపారు.వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారులతో మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు సమీక్ష సమావేశం నిర్వహించారు. జూరాల ప్రాజెక్టు ఆయకట్టుకు సాగునీటి విడుదల, నీటి లభ్యత, ఆయకట్టు అవసరాలు, పంటలకు నీటి సరఫరా తదితర అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ప్రస్తుత నీటి పరిస్థితిపై అధికారుల నుంచి వివరాలు తీసుకుని, రైతులకు సకాలంలో సాగునీరు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.....రైతులపై నిజమైన ప్రేమ కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉందన్నారు. రైతులను కాపాడుకునే బాధ్యత ప్రజా ప్రభుత్వంపై ఉందని, ఒక్క ఎకరా కూడా ఎండిపోకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.కృష్ణా నదిలో నీటి లభ్యత, జూరాల ఆయకట్టు అవసరాలను దృష్టిలో ఉంచుకుని వారాబందీ పద్ధతిలో సాగునీటిని అందిస్తామని తెలిపారు. వచ్చే వేసవిలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై తగిన శ్రద్ధ చూపలేదని మంత్రి విమర్శించారు. ఎన్నికల ముందు నార్లాపూర్ వద్ద ఒక్క పంపును ఆన్ చేసి ప్రాజెక్టు పూర్తయినట్లు ప్రచారం చేశారని ఆరోపించారు. పాలమూరు రైతుల ప్రయోజనాల కోసం గతంలో వరద నీటిని వినియోగించడంపై, కృష్ణా--భీమా నదులపై అవసరమైన బ్యారేజీల నిర్మాణంపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరిపి జూరాలకు నీటిని తీసుకురావడంపై ప్రభుత్వం ముందుగానే చర్యలు చేపట్టిందని, అయితే దీనిపై ప్రతిపక్షాలు రాజకీయ విమర్శలు చేస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు.రైతులకు సాగునీటిని వారాబందీలో ఇస్తామన్నారు.రైతులను కాపాడుకునే బాధ్యత మాదని తేల్చి చెప్పారు . జిల్లాలో ఒక్క ఎకరా కూడా ఎండనివ్వమని,వచ్చే వేసవిలో తాగునీటి సమస్య రాకుండా కూడా చర్యలు తీసుకుంటామని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.జూరాల ప్రాజెక్టు నిర్మాణ నాణ్యతను ప్రస్తావిస్తూ, భారీ వరద ప్రవాహాలు వచ్చిన సందర్భాల్లోనూ ప్రాజెక్టు నిలకడగా ఉందని మంత్రి పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించి ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.

ఇంజనీరింగ్ విద్యార్థిని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ మరియు టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ సెక్రటరీ కొండ్ర ఓంప్రకాష్

గురువారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామంలో అక్షిత రాణి కుటుంబాన్ని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే ఠాగూర్ మక్కాన్సింగ్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగుండం పోలీస్ కమిషనర్ అంబార్ ఝా కిషోర్ తో కలిసి మంత్రి మృతురాలు తండ్రి ఇసాక్ తల్లి రజితల పరామర్శించి ఓదార్చారు.

మాదిగ మహా శక్తీ వ్యవస్థాపకులు మోత్కుపల్లి నర్సింహులు గారు, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ సెక్రటరీ శ్రీ కొండ్ర ఓంప్రకాష్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ చదువుతూ హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ చదువుతున్న అక్షిత రాణి అనే విద్యార్థిని సింగరేణిలో ఎంట్రన్షిప్ చేస్తుందని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో ఈ నెల 13వ తేదీన ఇద్దరు వ్యక్తులు ఆమెకి పురుగుల మందు తాగించి అతి పాశవీకంగా హత్య చేశారని ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థిని హత్యకు కారణమైన వారిని పోలీసులు 24 గంటల్లోపు అరెస్టు చేశారని

మంత్రి తెలిపారు. దోషులకు చట్టపరంగా కఠిన శిక్ష పడేవిధంగా పోలీసులు చార్జిషీటు దాఖలు చేయాలని రామగుండం సీపీని మంత్రి ఆదేశించారు.

భవిష్యత్తులో దళితులపై పేదలపై ఎలాంటి సంఘటనలు జరగకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా బాధిత కుటుంబానికి రూ. 4.12 లక్షల పరిహారం అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మరో 4,12,000/- అందజేయడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

రాహుల్ గాంధీ ప్రధాని కావాలని కాటూరి వెంకటేశ్వర్లు పాదయాత్ర

రాహుల్ గాంధీ గారు ప్రధానమంత్రి కావాలనే ఆకాంక్షతో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వకేట్

కాటూరి వెంకటేశ్వర్లు గారు "ఘ+ఘ టశీతీ =అంవ శీట ×అఎఖ" పేరుతో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రలో భాగంగా ఈరోజు జుక్కల్ నియోజకవర్గంలోకి ఆయన ప్రవేశించారు.

ఈ సందర్భంగా బేగంపూర్ గేట్ వద్ద జుక్కల్ నియోజకవర్గ మాజీ ఎస్సీ సెల్ చైర్మన్, మాజీ ప్రచార కమిటీ అధ్యక్షులు సౌదగర్ అరవింద్ గారు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి కాటూరి వెంకటేశ్వర్లు గారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం "జై కాంగ్రెస్.. జై రాహుల్ గాంధీ" అంటూ నినాదాలు చేస్తూ పాదయాత్రలో భాగస్వాములయ్యారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

మళ్లీ తెరపైకి ఉమ్మడి పౌరస్మృతి



జనసంఘ్ 1957, 1962 ఎన్నికల ప్రణాళిక లు హిందూ కోడ్ చట్టాన్ని రద్దు చేయాలని కోరాయి. కానీ ఉమ్మడి పౌర స్మృతి గురించి ప్రస్తావించలేదు. ఈ డిమాండ్ 1967 ప్రణాళికలో కనిపించినప్పటికీ, 1971 లో మాయమైంది. 1980లో వచ్చిన బిజెపి తొలి ఎన్నికల ప్రణాళికలో కూడా దీని గురించి ఏమీ పేర్కొనలేదు. అటల్ బిహారీ వాజ్‌పేయి పార్టీ అధ్యక్షుడిగా ఉన్న 1984లో కూడా పరిస్థితి అలాగే ఉంది. కానీ ఎనభైల మధ్యలో ఎల్‌కె అద్వానీ నాయకత్వంలోని పార్టీ మూడు అంశాలను ప్రధాన ఎజెండాగా తీసుకుంది: యుసిసి, ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో రామమందిర నిర్మాణం. 1985 నాటి షా బానో కేసు సమయంలో బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ కలిసి యుసిసిని తమ ప్రధాన డిమాండ్లలో ఒకటిగా మార్చుకున్నాయి. ఏదైనా అంశంపై ప్రభుత్వం ప్రతికూలత ఎదుర్కొంటున్న సమయంలో ఆ అంశాన్ని పరిష్కరించే ప్రయత్నం చేయకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకు భావోద్వేగం కలిగించే మరో అంశాన్ని తెరపైకి తీసుకు రావడం రాజకీయ నాయకులకు పరిపాటిగా మారింది. ముఖ్యంగా ఈ విషయంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను పరిష్కరించేందుకు విధానపరంగా ఎటువంటి చొరవ చూపించలేక, భావోద్వేగ అంశాలతో ప్రజలలో కలకలం సృష్టించి పబ్బం గడుపుకోవడంలో ఆరితేరింది. ప్రభుత్వసేవలు పొందండి జులై 20న ఢిల్లీలో విద్యార్థులు, యువకులపై ఢిల్లీ పోలీసులు అమానుషంగా విరుచుకుపడిన సంఘటన మొత్తం దేశ ప్రజలను ఆందోళనకు గురిచేస్తుంటే, హోంమంత్రిగా కనీసం పార్లమెంట్ ముందుకు వచ్చి అసలేమీ జరిగిందో చెప్పే సాహసం చేయలేకపోయిన అమిత్ షా పార్లమెంట్ ముగియగానే బిజెపితోపాటు ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల్లో 2029లోపు ఉమ్మడి పౌరస్మృతి (యుసిసి) అమలు చేసి తీరుతామని ప్రకటించారు. దేశంలో 21 రాష్ట్రాల్లో బిజెపి, ఎన్‌డిఎ పాలన నడుస్తోందని, ఈ రాష్ట్రాల్లో 2029లోపు యుసిసిని అమలు చేస్తామని తెలిపారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో యుసిసి అమలు దిశగా చర్యలు తీసుకున్నామని, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోపు మిగతా రాష్ట్రాల్లోనూ యుసిసిని అమలు చేస్తామని చెప్పారు. రామమందిర నిర్మాణం, ఆర్టికల్ 370 రద్దు తర్వాత, కేంద్రంలో వరుసగా మూడవసారి అధికారంలో ఉన్న బిజెపి, తన మూడవ దీర్ఘకాలిక వాగ్దానాన్ని అసంపూర్తిగా వదిలివేయడానికి ఇష్టపడకపోవచ్చు. అయితే, ఈ విషయమై పార్లమెంట్‌లో ఓ చట్టం తీసుకొచ్చి, దేశవ్యాప్తంగా అమలు చేసే ప్రయత్నం చేయకుండా ఒక్కొక్క రాష్ట్రంలో చట్టాలు తీసుకు రావడం భావోద్వేగంగా ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నమే గాని చిత్తశుద్ధి ఉందని చెప్పలేము. దేశ ప్రజలు అందరికీ ఒకే రకమైన చట్టం ఉండాలనడంలో అభ్యంతరం లేదు. అయితే, పలు అంశాలను పరిగణనలోకి తీసుకొని, కొన్ని ప్రాంతాలకు లేదా వర్గాలకు కొన్ని మినహాయింపులు ఇవ్వక తప్పదు. నేడు ఉమ్మడి పౌరస్మృతిని డిమాండ్ చేస్తున్న ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిలు సైతం 1985 తర్వాతనే ఈ విషయమై ఒత్తిడి తెస్తున్నారు గాని, అంతకు ముందు లేదని గ్రహించాలి. గురుజీగా పేరొందిన రెండవ ఆర్‌ఎస్‌ఎస్ సర్‌సంఘచాలక్, ఎం. ఎస్. గోల్వాల్కర్, వాస్తవానికి 1972లోనే 'భిన్నత్వంలో ఏకత్వం' కోసం వాదిస్తూ ఈ విషయమై తన అభ్యంతరాలను వ్యక్తం చేశారు. 'ఆర్గనైజర్' వారపత్రికలో ప్రచురితమైన, ఆగస్టు 1972 నాటి గోల్వాల్కర్ ఇంటర్వ్యూలో జాతీయతా స్ఫూర్తిని పెంపొందించడానికి యుసిసి తప్పనిసరిగా ఉండాలా? అనే ప్రశ్నకు సమాధానమిస్తూ గోల్వాల్కర్ ఇలా చెప్పారు: లేదు. ఈ సమాధానం మీకు, ఇతరులకు ఆశ్చర్యం కలిగించవచ్చు. కానీ నా అభిప్రాయం ఇది.. భారతదేశం ఎల్లప్పుడూ వైవిధ్యాన్ని ప్రోత్సహించింది. అయినప్పటికీ, మనం శతాబ్దాలుగా బలమైన, ఐక్యదేశంగా ఉన్నాం. ఐక్యతకు మనకు కావాల్సింది సౌహార్దం, ఏకరూపత కాదు. ముస్లింలలో బహుభార్యత్వం గురించిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఆయన ఇలా పేర్కొన్నారు: యాంత్రికంగా (సివిల్ కోడ్‌ను) ఏకీకృతం చేసే ప్రయత్నాలు సరికావు. ముస్లింలు తమ (వ్యక్తిగత) చట్టాన్ని తమ పద్ధతిలో రూపొందించుకోనివ్వండి. బహుభార్యత్వం తమకు మంచిది కాదనే నిర్ధారణకు వారు వచ్చిన రోజు నేను సంతోషిస్తాను. కానీ నా అభిప్రాయాలను వారిపై బలవంతంగా రుద్దాలని నేను కోరుకోను.. విభిన్న జీవన విధానాల వైవిధ్యాన్ని పరిరక్షించడానికి నేను అనుకూలంగా ఉన్నాను. రైతు భరోసాకు డ్రోన్ టెక్నాలజీ ‾ యుసిసిపై సంఘ్ పరివార్ కఠిన వైఖరి ఆ తర్వాత, ప్రధానంగా 1980ల మధ్యలో షా బానో కేసు తర్వాత, బిజెపి పాగా వేయడానికి ప్రయత్నిస్తున్న సమయంలో రూపుదిద్దుకుంది. సాంప్రదాయ హిందూ వ్యక్తిగత చట్టాలను క్రోడీకరించడం, ఏకీకృతం చేయడం, ఆధునీకరించడం లక్ష్యంగా తెచ్చిన 'హిందూ కోడ్ బిల్లు' విషయానికి వస్తే, 1955 ఏప్రిల్ 15న దీనిపై వ్యతిరేకత బలపడింది. అప్పుడు జనసంఘ్ కేంద్ర కార్యవర్గ కమిటీ, 'ప్రజల నుండి ఎటువంటి ఆదేశం (మాండేట్) తీసుకోకుండా, ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా' ఈ చర్యను తీసుకున్నారని పేర్కొంటూ తీవ్ర అసమ్మతిని వ్యక్తం చేసింది. జనసంఘ్ 1957, 1962 ఎన్నికల ప్రణాళికలు హిందూ కోడ్ చట్టాన్ని రద్దు చేయాలని కోరాయి. కానీ ఉమ్మడి పౌర స్మృతి గురించి ప్రస్తావించలేదు. ఈ డిమాండ్ 1967 ప్రణాళికలో కనిపించినప్పటికీ, 1971 లో మాయమైంది. 1980లో వచ్చిన బిజెపి తొలి ఎన్నికల ప్రణాళికలో కూడా దీని గురించి ఏమీ పేర్కొనలేదు. అటల్ బిహారీ వాజ్‌పేయి పార్టీ అధ్యక్షుడిగా ఉన్న 1984లో కూడా పరిస్థితి అలాగే ఉంది.

ఆరోగ్య బీమా సంస్థలపై పాలసీదారుల ఆగ్రహం

న్యూఢిల్లీ :

అనారోగ్యం పాలయినప్పుడు అత్యవసర సమయంలో వైద్య బీమా ఉంటే ఎంతో ధీమాగా ఉంటుందని పాలసీలు కొనుగోలు చేసిన వారికి అంతిమంగా నిరాశనే ఎదురవుతోంది. హాస్పిటల్‌లో చేరిన తర్వాత అడ్డగోలు షరతులు పెట్టి.. బీమా వర్తింపునకు సంబంధిత సంస్థలు మోకాలడ్డు వేస్తోన్నాయని రిపోర్టులు వస్తోన్నాయి. వైద్య బీమా కంపెనీలపై ఫిర్యాదులు దాదాపు రెట్టింపు కావడమే ఇందుకు నిదర్శనం. ఈ ఏడాది జూన్‌తో ముగిసిన రెండవ త్రైమాసికంలో బీమా ఉత్పత్తులపై ఫిర్యాదులు 45 శాతం పెరిగాయని.. ఇందులో ఎక్కువగా ఆరోగ్య బీమా పాలసీలపైనే ఉన్నాయని 'ఇన్సూరెన్స్ సమాధాన్' తన 2025 రిపోర్ట్‌లో వెల్లడించింది. బీమా రంగంలోని తీరుతెన్నులను విశ్లేషిస్తూ ఆ సంస్థ ఓ నివేదికను విడుదల చేసింది. ఆ వివరాలు.. ఫిర్యాదులు దాఖలు చేయడంలో 31 నుండి 40 సంవత్సరాల వయస్సు గల పాలసీదారులు అత్యంత చురుకుగా ఉన్నారు. దేశంలోఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా 16 శాతం ఫిర్యాదులు చోటు చేసుకున్నాయి. పాలసీదారులకు తప్పుగా విక్రయించడం, క్లెయిమ్ వివాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ఈ ఏడాది మార్చితో ముగిసిన మొదటి త్రైమాసికంలో 684 ఫిర్యాదులు నమోదు కాగా, రెండవ త్రైమాసికంలో 974 ఫిర్యాదులు నమోదయ్యాయి. ఇది 45 శాతం పెరుగుదల. వివాదాస్పద క్లెయిమ్‌ల విలువ రూ. 83.5 కోట్ల నుండి రూ. 119.5 కోట్లకు పెరిగింది. ఇది 43 శాతం కంటే ఎక్కువ పెరగడం ఆందోళనకరం.

తప్పుగా విక్రయించడం..

తప్పు దారి పట్టించే బీమా ఉత్పత్తుల విక్రయాలపై ఫిర్యాదులు 11.2 శాతం పెరిగాయి. ఇందులో ఆరోగ్య బీమా ఫిర్యాదులు 68 శాతం పెరగ్గా.. జీవన బీమాపై 25.5 శాతం, సాధారణ బీమాపై 6.9 శాతం చొప్పున ఫిర్యాదులు పెరిగాయి. ఎండోమెంట్ పాలసీలు అత్యంత తప్పుగా విక్రయించిన వాటిలో ఎక్కువగా ఉన్నాయి. ఇవి పాలసీదారులను జరిమానాలు, తక్కువ రాబడి, మూలధన క్షీణతకు గురిచేస్తున్నాయని పాలసీదారులు ఫిర్యాదు చేశారు. పాలసీదారులు, ముఖ్యంగా యువ తరాలు, తమ హక్కుల కోసం నిలబడుతున్నారని ఇన్సూరెన్స్ సమాధాన్ సహవ్యవస్థాపకురాలు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శిల్పా అరోరా తెలిపారు. ఏజెంట్లపై అధిక కమిషన్లు, విక్రయ ఒత్తిడి కారణంగా తప్పుదారి పట్టించే విక్రయ ఫిర్యాదులు పెరుగుతున్నాయన్నారు.



సెల్ఫ్ డ్రైవింగ్ ఆటో

స్వయంగతి పేరిట ప్రవేశపెట్టిన ఒమెగా సీకి మొబిలిటీ

న్యూఢిల్లీ :

సెల్ఫ్ డ్రైవింగ్‌తో ఎలక్ట్రిక్ ఆటో వచ్చేసింది. దీనిని డ్రైవ్ చేయడానికి ఇక డ్రైవర్లు అవసరం లేదు. ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ తయారీ సంస్థ ఒమెగా సీకి మొబిలిటీ దేశంలో తొలి సెల్ఫ్-డ్రైవింగ్ ఆటోను పరిచయం చేసింది. 'స్వయంగతి' పేరిట ఈ ఆటోను లాంఛనంగా ప్రవేశపెట్టింది. ఈ కొత్త మోడల్ ప్యాసింజర్ వెర్షన్ ధర రూ.4 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం కాగా.. కార్గో వెర్షన్ రూ.4.15 లక్షలకు (ఎక్స్ షోరూమ్) లభించనుంది. ముందస్తు బుకింగ్స్ ప్రారంభమయ్యాయని, డెలివరీలు త్వరలో మొదలవుతాయని కంపెనీ ప్రకటించింది. స్వయంగతి ఆటో.. 10.3 కెడబ్ల్యుహెచ్ బ్యాటరీతో వస్తుంది. ఫుల్ ఛార్జ్ చేస్తే గరిష్టంగా 120 కిలోమీటర్ల వరకు ప్రయాణించొచ్చు. అయితే ఈ వాహనానికి అవసరమైన ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై కంపెనీ ఇంకా వివరాలు వెల్లడించలేదు.

ఇందులో కంపెనీ ఇవి ప్లాట్‌ఫాంతో పాటు ఎఐ ఆధారిత అటానమీ సిస్టమ్ ఉంది. లైడార్ టెక్నాలజీ, జిపిఎస్, 6 కిలోమీటర్ల దూరం వరకు అడ్డంకులను గుర్తించే సెన్సర్లు, మల్టీ సెన్సర్ నావిగేషన్, రిమోట్ సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. డ్రైవర్ లేకుండానే ముందుగానే మ్యాప్ చేసిన మార్గంలో ప్రయాణించగలదు. మొదటి దశ పరీక్షలు విజయవంతం కాగా.. రెండో దశ పరీక్షలు త్వరలో నిర్వహిస్తామని సంస్థ చెప్పింది. ఇందులో భాగంగా వివిధ ప్రాంతాల్లో నియంత్రిత కమర్షియల్ ఆపరేషన్లు ప్రారంభం కానున్నాయి. విమానాశ్రయాలు, టెక్ పార్కులు, గేటెడ్ కమ్యూనిటీలు, పారిశ్రామిక ప్రాంతాలు, స్మార్ట్ సిటీల్లో స్వయంగతి ఆటోలను ప్రవేశపెట్టే యోచనలో కంపెనీ ఉంది. రాబోయే రెండేళ్లలో 1,500 సెల్ఫ్ డ్రైవింగ్ త్రీ-వీలర్లను ఉత్పత్తి చేయాలని ఒమెగా సీకి ప్రణాళికలు వేసింది. భారత రవాణా రంగంలో స్వయంగతి ఆవిష్కరణ కీలకమైందని కంపెనీ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ ఉదరు నారాంగ్ తెలిపారు. 'ఎఐ, లైడార్, ఆటానమస్ నావిగేషన్ వంటి అత్యాధునిక టెక్నాలజీని భారత్‌లోనే అభివృద్ధి చేసి, అందరికీ అందుబాటులో ఉండే ధరలో తీసుకొచ్చాం' అని తెలిపారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

భారత్ వృద్ధిరేటు అంచనాలు తగ్గింపు

న్యూఢిల్లీ :

భారత్ వృద్ధిరేటు అంచనాలను ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఎడిఒ) తగ్గించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ వృద్ధిరేటు 6.5 శాతంగా ఉండొచ్చని ఆసియాన్ డెవలప్‌మెంట్ ఔట్‌లుక్ నివేదిక వెల్లడించింది. ఈ యేడాది ప్రథమార్థంలో 7.8 శాతం వృద్ధిరేటు నమోదు చేసినా.. ద్వితీయార్థంలో అదికాస్త తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది.మెరుగైన వినియోగం, ప్రభుత్వ వ్యయం కారణంగా 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో జిడిపి వృద్ధిరేటు 7.8 శాతంగా నమోదైంది. అయితే అమెరికా ప్రభుత్వం విధించిన సుంకాల ప్రభావం ఎగుమతులపైనా పడుతుందని, అందువల్లే ఈ ఆర్థిక సంవత్సరం రెండోభాగంతో పాటు వచ్చే ఏడాదిలోనూ వృద్ధి రేటు తగ్గనుంది. అయితే స్థిరమైన దేశీయ డిమాండ్, సేవారంగ ఎగుమతులు సుంకాల ప్రభావాన్ని కాస్త తగ్గించొచ్చని నివేదికలో పేర్కొంది. ఇతర దేశాలకు ఎగుమతులు పెరగడం, జిడిపిలో వాటి వాటా తక్కువగా ఉండటం కలిసొస్తుందని తెలిపింది. ఇక, బడ్జెట్ అంచనాల ప్రకారం ద్రవ్యలోటు 4.4 శాతం. అయితే అప్పుడు జిఎస్‌టి కోతలను అందులో ఎక్కడా ప్రస్తావించలేదు. ఈ కోతలతో పన్ను ఆదాయం కొంతమేర తగ్గి, ద్రవ్యలోటు పెరిగేందుకు కారణమవుతుందని ఈ నివేదిక అంచనా వేసింది.

గూడూరు జయశ్రీకి న్యాయం చేయండి

-ఇంట్లో బంధించిన అత్త మీరాబాయిపై చర్యలు తీసుకోండి!
-గతంలో ఆమెకు రాసిచ్చిన ఇల్లు, ఆస్తులు ఇప్పించండి!
-ఎస్సై సుమన్ కు విన్నవించిన ప్రజా సంఘాల నాయకులు!
-డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, చుంచు రాజేందర్, నేదునూరి జ్యోతి,మాదాసి సురేష్!

24/09/2026: హన్మకొండ

న్యాయం కోసం ఇంటిలో బంధించబడి నిరసన చేస్తున్న బాధితురాలు గూడూరు జయశ్రీకి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాదిగ హక్కుల దండోరా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, దళిత బహుజన ఫ్రంట్ చుంచు రాజేందర్,ఎన్ ఎఫ్ఐ డబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి,ప్రజా సంఘాల జెఎసి జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ లు కోరారు. ఈ మేరకు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వారు గురువారం సుబేదారి ఎస్సై సుమన్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో జయశ్రీ మీద తన అత్త మీరాబాయి తో పాటు భర్త రాధాకృష్ణ గృహహింసకు పాల్పడుతూ అదనపు కట్నం తేవాలని హింసించారని దీనిపై ఆమె సుబేదారి పోలీస్ స్టేషన్లో కేసు కూడా పెట్టారని తెలిపారు. దీంతో రాజీ మార్గంగా హన్మకొండ రాంనగర్ లోని ఇల్లు తో పాటు హనుమకొండ చౌరస్తాలో గల షాపును నోటరీ డాక్యుమెంట్ ద్వారా రాసి ఇచ్చారని 10 సంవత్సరాల తర్వాత కోర్టుకు వెళ్లి కోడలతోపాటు మనవడు కార్తీకు మనవరాలు తేజస్విని బయటకు గెంటివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులను తీసుకొచ్చి జయశ్రీ సామాను ఎత్తుకెళు తుండగా ఆమె కూతురుతో కలిసి అడ్డగించిందని కోపద్రికులైన మీరాబాయి ఆమె కూతుర్లు అల్లుళ్ల కలిసి జయశ్రీ ని ఆమె కూతురును ఇంట్లో బంధించి తాళం వేశారని దిక్కుతోచని స్థితిలో బాధితులు తిండి లేక నిద్ర లేక ఆకలితో అలమటిస్తూ నరకయాతన అనుభవిస్తున్నారని అన్నారు. వెంటనే జోక్యం చేసుకొని బాధితురాలికి న్యాయం చేయాలని ఎస్ఐ సుమనుకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేరళ ప్రసాద్ పటేల్, చైతన్య మహిళా సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ జంపాల కళా తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు సంగెం స్వరూపం, ఎన్ఎఫ్ఐ డబ్లూ జిల్లా నాయకురాలు పొడిచేటి సరళ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ జిల్లా దళిత క్రైస్తవ మొదటి ఆవిర్భావ సభకు ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కటింగ్ చేసి ఆవిర్భావ దినోత్సవ సభను ప్రారంభించిన చిలువేరు శ్రీనివాస్ ఈ సభకు ఆశేషజానవాహిని తరలించడం లో కర్యత్సవ సోదర సోదరిమనులు తరలీవచ్చిసభను విజయవంతం చేసినందుకు నాయొక్క వందనాలు మన సమస్యలపై పోరాటం చేయవలిసిన సమయం హసన్నమైనది అందరు గమనించగలరు ఎవరికీ ఇబ్బంది వచ్చిన ఆదు కోవటానికీ తెలియజేస్తున్న సభకు వచ్చినందుకు కృతజ్ఞతలు

చిలువేరు శ్రీనివాస్
చైర్మన్
వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ూజ డిపార్ట్మెంట్ తెలంగాణ

మన ప్రజా ప్రభుత్వ కృషితో…
కర్ణాటక నుండి కృష్ణా జలాలు విడుదల..
కర్ణాటక ప్రభుత్వంతో ఫలించిన ప్రభుత్వ చర్చలు..
జూరాల ప్రాజెక్టు కు 3 టీఎంసీల నీటి విడుదలకు కర్ణాటక అంగీకారం.

నారాయణపూర్ నుండి నీటి విడుదల చేసిన అధికారులు

సేవా కార్యక్రమాల్లో ముందుండాలి యువత

ఏకలవ్య యూత్ అన్నదాన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గౌని సుధారాణి

హాలియా: ఏకలవ్య యూత్ ఆధ్వర్యంలో నిన్న రాత్రి నిర్వహించిన అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాలియా మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ గౌని సుధారాణి గారు హాజరై భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు.ఈ సందర్భంగా గౌని సుధారాణి గారు మాట్లాడుతూ… యువత సేవా కార్యక్రమాల్లో ముందుండటం అభినందనీయమని, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం ద్వారా ప్రజలకు మరింత చేరువ కావచ్చని అన్నారు.ప్రజలతో మమేకమై, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఏకలవ్య యూత్ సభ్యులను ఆమె అభినందించారు. యువత ఐక్యతతో ముందుకు సాగుతూ హాలియా ప్రాంత అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏకలవ్య యూత్ సభ్యులు, స్థానిక నాయకులు, యువకులు, భక్తులు మరియు ప్రజలు పాల్గొన్నారు. “సేవే సమాజానికి బలం.. యువతే మార్పుకు ప్రతీక” అనే స్ఫూర్తితో కార్యక్రమం కొనసాగింది.

రైతుల సంక్షేమం, సాగునీటి రంగానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

రైతుల సంక్షేమం, సాగునీటి రంగానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కోరిన వెంటనే రాష్ట్రానికి నీరు విడుదల చేసేందుకు అంగీకరించిన కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కు ధన్యవాదాలు తెలిపారు. సాగునీటి విషయంలో ప్రస్తుతం తలెత్తిన పరిస్థితులు భవిష్యత్తులో రాకుండా అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య సమాచార లోపం లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ప్రాజెక్టుల్లో

అందుబాటులో ఉన్న నీటి నిల్వలు తదితర వివరాలను ప్రతిరోజూ మీడియాకు తెలియజేయాలని సూచించారు. తద్వారా రైతులు, ప్రజలకు నీటి పరిస్థితిపై స్పష్టమైన అవగాహన కలుగుతుందని తెలిపారు. సాగునీటి పంపిణీలో వారబంధీ విధానాన్ని రైతులకు ముందుగానే వివరించి, అందుకు అనుగుణంగా పంటల సాగు ప్రణాళిక చేసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. రైతులకు ఎప్పటికప్పుడు వాస్తవ పరిస్థితులను తెలియజేయాలన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నీటి లభ్యతకు అనుగుణంగా సాగునీటి సరఫరాను కొనసాగించాలని అన్నారు. నీటి విడుదలకు సంబంధించి ఇరిగేషన్ అధికారులు ఏవైనా ఆదేశాలు లేదా నిర్ణయాలు తీసుకున్నప్పుడు వాటిని వెంటనే స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియజేయాలని మంత్రి సూచించారు. అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, రైతుల మధ్య నిరంతర సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలని, సమాచార లోపాలను పూర్తిగా తొలగించడం ద్వారా సాగునీటి నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ భవన్‌లో నిర్వహించిన “ఎల్ నినో ఎఫెక్ట్ -- సాగునీటిరంగం ఽ వ్యవసాయం” కార్యక్రమంలో మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రముఖ ఇంజనీర్ గుర్రం కోటిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం గుర్రం కోటిరెడ్డి మెమోరియల్ అవార్డు గ్రహీతలను సన్మానించి అవార్డులు అందజేశారు.ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కరువును ఎదుర్కొనేందుకు ఇంజనీర్లు తమ విలువైన సూచనలు, సలహాలను ప్రభుత్వానికి అందించాలని మంత్రి కోరారు. ఇంజనీర్లు లేనిదే దేశ అభివృద్ధి సాధ్యం కాదని, ముఖ్యంగా వ్యవసాయ రంగంలో ఇంజనీర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.ూదీజ సొరంగం ప్రాజెక్టు పూర్తయితే నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు గ్రావిటీ ద్వారా రెండు పంటలకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని మంత్రి తెలిపారు. ూదీజ సొరంగం పూర్తి అయితే తన జన్మ ధన్యమవుతుందని అన్నారు.=ఒదీ శాఖతో పాటు పంచాయతీరాజ్ శాఖ ద్వారా తొలి దశలో రూ.20 వేల కోట్లతో ూవీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు, గ్రామం నుంచి మండల కేంద్రానికి, మండలం నుంచి జిల్లా కేంద్రానికి మెరుగైన కనెక్టివిటీ కల్పించేలా సింగిల్ లేన్ రోడ్లను డబుల్, ఫోర్ లేన్ రోడ్లుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు పేర్కొన్నారు.

రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ‘ఆర్యదాన్ ముహమ్మద్’ అవార్డు ప్రదానం

బెస్ట్ పబ్లిక్ సర్వెంట్–2026కు సీఎం ఎంపిక
కేరళ నిలంబూరులో అవార్డు ప్రదానోత్సవం
ైతు, బీసీ, ప్రజా సంక్షేమ పాలనకు గుర్తింపు

హైదరాబాద్: ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మక ‘ఆర్యదాన్ ముహమ్మద్ – 2026’ బెస్ట్ పబ్లిక్ సర్వెంట్–2026 (ఉత్తమ ప్రజా సేవకుడు) అవార్డుకు ఎంపికయ్యారు. కేరళకు చెందిన దిగ్గజ కాంగ్రెస్ నేత, దివంగత ఆర్యదాన్ ముహమ్మద్ స్మారకార్థం ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ ఈ పురస్కారాన్ని అందజేస్తోంది. తెలంగాణలో రైతులు, వెనుకబడిన వర్గాలు, సామాన్య ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, దూరదృష్టి గల నాయకత్వానికి గానూ ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ వర్కింగ్ చైర్మన్, నిలంబూర్ ఎమ్మెల్యే ఆర్యదాన్ షౌకత్ తెలిపారు.
అవార్డు ఎంపికకు ఎంపీ బెన్నీ బెహనన్, కేరళ రెవెన్యూ శాఖ మంత్రి ఎ.పి. అనిల్‌కుమార్, ప్రముఖ మేధావి కల్పేట్టా నారాయణన్ జ్యూరీగా వ్యవహరించారు. ప్రజాస్వామిక విలువలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉన్న నిబద్ధతను ఈ సందర్భంగా జ్యూరీ ప్రత్యేకంగా కొనియాడింది.ఆర్యదాన్ ముహమ్మద్ నాలుగో వర్ధంతిని పురస్కరించుకుని కేరళలోని నిలంబూర్‌లో శుక్రవారం ఉదయం 10 గంటలకు అవార్డును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రదానం చేస్తారు. పురస్కారం కింద రూ. లక్ష నగదు బహుమతి, ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేస్తారు. వేడుకలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కె.సి. వేణుగోపాల్, ఆర్యదాన్ ముహమ్మద్ స్మారక ఉపన్యాసం చేస్తారు. ఆర్యదాన్ ముహమ్మద్ కేరళ కాంగ్రెస్ సీనియర్ నేత. 8 సార్లు ఎమ్మెల్యేగా, కేరళలోని వివిధ మంత్రివర్గాల్లో నాలుగు సార్లు వివిధ శాఖలకు మంత్రిగా సేవలు అందించారు. రాజనీతిజ్ఞుడైన ఆర్యదాన్ ముహమ్మద్ దూరదృష్టి గల నేతగా, అద్భుతమైన పార్లమెంటేరియన్ గా, సమర్థుడైన పాలకునిగా, కార్మిక వర్గ ఛాంపియన్‌గా కేరళ ప్రజల మదిలో నిలిచిపోయారు. నిజాయితీ, లౌకిక విలువలు, ప్రజా సంక్షేమ పాలనకు మారుపేరుగా ఆర్యదాన్ ముహమ్మద్ గుర్తింపుపొందారు.

అన్వేషనేత్రం

కంటి చూపు కోల్పోయిన బాలికకు చేయూత-ఎమ్మెల్యే వేముల వీరేశం

అన్వేషనేత్రం,నకిరేకల్ :

నా మనమరాలు తూర్పాటి అక్షయకు కంట్లో సిమెంట్ పడి ఒక కన్ను చూపు పోవడం జరిగింది డాక్టర్లు కన్ను గుడ్డు మార్పిడి చేయవలసిందిగా చెప్పినారు.ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సార్ దృష్టికి తీసుకుపోగా డాక్టర్లతో మాట్లాడి తన వంతు పూర్తిసహకారాన్ని అందిస్తానని మాకు దౌర్యం ఇచ్చిన గౌరవ వేముల వీరేశం కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

గణనాథుని లక్కీడ్రాలో బుల్లెట్ బండిని వరించిన కేసారం గ్రామవాసి బత్తుల పూజిత మల్లేష్ దంపతులు

గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

పొట్టి శ్రీరాములు సెంటర్‌లో ఉత్కంఠగా సాగిన లక్కీ డ్రా

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ :24 (అన్వేషనేత్రం):

గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాధి, జిల్లా కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి, 21వ వార్డు కౌన్సిలర్ పోలగాని బాలుగౌడ్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో పీఎస్ఆర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద నిర్వహించిన లక్కీ డ్రా కేసారం గ్రామవాసి బత్తుల పూజిత మల్లేష్ లకు బుల్లెట్ బైక్ వారికి దక్కడం అభినందనీయమని కమిటీ సభ్యులు అన్నారు. వారు కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని, యువత ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భక్తుల్లో మరింత ఉత్సాహం నెలకొంటుందని వారు పేర్కొన్నారు. అనంతరం ఉత్కంఠగా నిర్వహించిన లక్కీ డ్రాలో కేసరం గ్రామానికి చెందిన బత్తుల మల్లేష్ పూజిత దంపతుల పేరుపై బుల్లెట్ బైక్‌తో పాటు 21 కిలోల లడ్డూ బహుమతి లభించింది. శ్రీరామ్‌సాయిరాం సంధ్య దంపతులు 26 కిలోల లడ్డూను రూ.33 వేల వేలంపాటలో దక్కించుకున్నారు. లక్కీ డ్రా ఫలితం కోసం భక్తులు ఆసక్తిగా ఎదురుచూడగా, విజేతల పేర్లు ప్రకటించడంతో కార్యక్రమం సందడిగా మారింది.ఈ కార్యక్రమంలో పీఎస్ఆర్ యూత్ కమిటీ సభ్యులు మురళి (చంటి), నరేష్, సైదులు, గణేష్, సాయిదీప్, మహేష్, నవీన్, వంశీ, శ్యామ్, కిషోర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

సుడిగాలికి నిరాశ్రయులైన వారిని ప్రభుత్వం ఆదుకోవాలి

సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు అన్నవరపు సత్యనారాయణ డిమాండ్

పాల్వంచ అమ్వేశనేత్రం:

తుఫాను ప్రభావంతో సంభవించిన సుడిగాలికి ఇళ్లు, విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకూలి నిరాశ్రయులైన ప్రజలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు అన్నవరపు సత్యనారాయణ డిమాండ్ చేశారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొరంపల్లి బంజర నుంచి సోంపల్లి మీదుగా దంతలబోర ఎస్సీ కాలనీ వరకు సుడిగాలి తీవ్ర ప్రభావం చూపిందన్నారు. గురువారం దంతలబోర ఎస్సీ కాలనీలో సుడిగాలి బాధితులను సీపీఎం నాయకుల బృందంతో కలిసి పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా అన్నవరపు సత్యనారాయణ మాట్లాడుతూ సుడిగాలి కారణంగా సుమారు 12 విద్యుత్ స్తంభాలు, వైర్లు నేలకూలడంతో పాటు నాలుగు డీబీలు దెబ్బతిన్నాయని తెలిపారు. మామిడి, టేకు తదితర చెట్లు, జామాయిల్ తోటలు నేలమట్టమయ్యాయని చెప్పారు. పలు ఇళ్ల రేకులు ఎగిరిపోవడంతో పైకప్పులు దెబ్బతిన్నాయని, ప్రజలు వర్షంలో తడుస్తూ జీవించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.

సుమారు 11 ఇళ్లకు పైకప్పులు దెబ్బతిన్న నేపథ్యంలో బాధితులకు వెంటనే పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరారు. దెబ్బతిన్న ఇళ్లకు అత్యవసరంగా రేకులు అందించి మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విద్యుత్ స్తంభాలు నేలకూలడంతో నాలుగు గ్రామాలు విద్యుత్ సరఫరా లేక అంధకారంలోకి వెళ్లాయని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి సరఫరాను పునరుద్ధరించాలని కోరారు. అలాగే మామిడి, జామాయిల్ తదితర తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే బాధిత ప్రజలకు త్వరితగతిన సహాయం అందుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టాన్ని అంచనా వేసి సహాయక చర్యలు చేపట్టాలని అన్నవరపు సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి పాకాల వెంకటరావు, నాయకులు తంబల శ్రీనివాసరావు, రాంబాబు, వర్మ, రవి తదితరులు పాల్గొన్నారు.

మండపం వద్దే మట్టి గణనాథుని నిమజ్జనం..

ఆదర్శంగా నిలిచిన వెంకటరమణ కాలనీ

పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట.. వినాయక ఉత్సవ నిర్వాహకులకు స్ఫూర్తిదాయకం

నల్లగొండ, సెప్టెంబర్ 24 (అన్వేషనేత్రం):వినాయక చవితి ఉత్సవాల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ సాగర్ రోడ్డు 9వ డివిజన్ వెంకటరమణ కాలనీలో చేపట్టిన మట్టి వినాయకుడి నిమజ్జనం ఆదర్శంగా నిలిచింది. అయ్యప్ప ఆలయం సమీపంలోని కాలనీలో మణికంఠ యువజన సంఘం ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న మట్టి వినాయక విగ్రహాన్ని బుధవారం రాత్రి మండపం వద్దే పాలు, నెయ్యి, కొబ్బరి నీళ్లు, నీటితో నిమజ్జనం చేశారు. సంప్రదాయానికి భంగం కలగకుండా, పర్యావరణానికి హాని కలగకుండా నిర్వహించిన ఈ కార్యక్రమం వినాయక ఉత్సవాలు నిర్వహించే ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించడం వల్ల నిమజ్జనం అనంతరం అవి సహజంగా కలిసిపోయే అవకాశం ఉండటంతోపాటు జలవనరుల పరిరక్షణకు కూడా దోహదపడుతుందని కాలనీ వాసులు తెలిపారు. ప్రతి వినాయక మండపం నిర్వాహకులు మట్టి విగ్రహాలకు ప్రాధాన్యం ఇచ్చి, పర్యావరణహిత నిమజ్జన కార్యక్రమాలను ప్రోత్సహించాలని వారు కోరారు. భక్తి, సంప్రదాయంతోపాటు పర్యావరణ పరిరక్షణను మేళవించిన వెంకటరమణ కాలనీ కార్యక్రమం పట్టణంలో ప్రత్యేకంగా నిలిచింది. కార్యక్రమంలో మణికంఠ యువజన సంఘం కమిటీ సభ్యులు ఎన్. అశోక్, కె. లింగస్వామి, ఎన్. వెంకటేశ్వర్లు, ఎం. నగేష్, ఎ. వెంకన్న, ఎం. కృష్ణ, ఎన్. నాగార్జున, సిహెచ్. శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గణపతి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి:

మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి,గణనాథుని లడ్డూను రూ.21,116కు దక్కించుకున్న మొరిశెట్టి నివేదితలక్షాధి,

రెండో లడ్డూ రూ.15,116 కు దక్కించుకున్న ఎస్.ఎస్.ఆర్. ప్రసాద్.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ :24 (అన్వేషనేత్రం):. గణనాథుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి ఆకాంక్షించారు. సూర్యాపేట పురపాలక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాథునికి నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన పూజలు ముగిసిన అనంతరం లడ్డూ ప్రసాదాల బహిరంగ వేలం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా మొదటి లడ్డూను చైర్‌పర్సన్ నివేదిత లక్షాధి రూ.21,116కు వేలంలో కైవసం చేసుకున్నారు. రెండో లడ్డూను ఎస్.ఎస్.ఆర్. ప్రసాద్ రూ.15,116కు దక్కించుకున్నారు. గణనాథుని లడ్డూ ప్రసాదాన్ని వేలంలో దక్కించుకోవడం ఆనందంగా ఉందని, వినాయకుని కృపతో పట్టణ ప్రజలందరికీ మంచి జరగాలని నివేదిత ఆకాంక్షించారు.వినాయక చవితి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో నవరాత్రుల పాటు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించామని, సిబ్బంది, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. పండుగలు ప్రజల్లో ఆధ్యాత్మికతతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. హన్మంత రెడ్డి, వైస్ చైర్మన్ ఎం.డి. షఫీ ఉల్లా, కౌన్సిలర్ గండూరి రమేష్, ఆర్వో జానేశ్వరి, మున్సిపల్ సిబ్బంది సంగు మాధవి, ఎం.డి. గౌసుద్దిన్, యాదగిరి, ఇండ్ల మనోజ్, హరిత, వెంకటేశ్వర్లు, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, జె. వెంకన్న, నాగరాజు, హాజారీ రమేష్, మధు, భిక్షం, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

డిండి ప్రాజెక్టుకు పది రోజుల్లో నీళ్లు తెచ్చేందుకు కృషి

ఆయకట్టులో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే బాలు నాయక్

రైతులు పుకార్లను నమ్మొద్దు.. నీటిని పొదుపుగా వినియోగించాలి

నల్లగొండ/డిండి,సెప్టెంబరు 24 (అన్వేషనేత్రం): వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో డిండి ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు. డిండి మండల కేంద్రంలోని నీటిపారుదల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయంలో గురువారం అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టులో నీటి లభ్యత, ప్రస్తుత నిల్వలు, ఆయకట్టు పరిస్థితులు, సాగునీటి అవసరాలు, నీటిని తరలించే మార్గాలపై అధికారులతో చర్చించారు. కరువు ప్రభావిత ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించడమే లక్ష్యంగా డిండి ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు.

కల్వకుర్తి నుంచి నీటి తరలింపునకు సమన్వయం

వర్షాలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బాలు నాయక్ తెలిపారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం నుంచి డిండి ప్రాజెక్టులోకి నీటిని తరలించేందుకు సంబంధిత ప్రాంతాల ఎమ్మెల్యేలతో సమన్వయం చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే వారితో మాట్లాడినట్లు వెల్లడించారు. డిండి ప్రాజెక్టుకు నీరు చేరేలా అన్ని స్థాయిల్లో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పది రోజుల్లో ప్రాజెక్టులోకి నీటిని తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని, ఆయకట్టు కింద ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యమని చెప్పారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

పుకార్లను నమ్మొద్దు

డిండి ప్రాజెక్టులోకి నీరు రాదని, ఆయకట్టు రైతులకు సాగునీరు అందదంటూ సామాజిక మాధ్యమాల్లో, ప్రతిపక్షాల నుంచి జరుగుతున్న ప్రచారాన్ని రైతులు నమ్మవద్దని ఎమ్మెల్యే సూచించారు. వాస్తవ పరిస్థితులను రైతులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ, అవసరమైన నీటిని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తున్నామని తెలిపారు. రైతుల ప్రయోజనాలే ప్రధానంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.

నీటిని పొదుపుగా వినియోగించాలి

ప్రాజెక్టులోకి నీరు చేరిన అనంతరం రైతులు నీటిని పొదుపుగా, అవసరానికి అనుగుణంగా వినియోగించుకోవాలని బాలు నాయక్ కోరారు. ప్రతి ఎకరాకు నీరు అందేలా సాగునీటి వినియోగంలో రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అందుబాటులో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకుంటే ఎక్కువ విస్తీర్ణానికి సాగునీరు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు.

అధికారులకు సూచనలు

సమీక్ష సందర్భంగా నీటిపారుదల శాఖ అధికారులు ప్రాజెక్టులోని నీటి లభ్యత, నిల్వలు, ఆయకట్టు అవసరాలు, నీటి సరఫరా పరిస్థితులను ఎమ్మెల్యేకు వివరించారు. రైతులకు సాగునీరు అందించే విషయంలో సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో ముందుకు వెళ్లాలని అధికారులను బాలు నాయక్ ఆదేశించారు. అవసరమైన ప్రతి స్థాయిలో మాట్లాడి, సమన్వయం చేసి డిండి ఆయకట్టు రైతులకు నీటిని అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.సమీక్ష సమావేశంలో నీటిపారుదల శాఖ అధికారులు దొంతినేని వెంకటేశ్వరరావు, ముత్యాల శశిధర్‌రెడ్డి, గడ్డమీద సాయికుమార్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైన అమూల్య,రూప, అక్షర

నల్లగొండ,అన్వేషనేత్రం సెప్టెంబర్ 24 :

ఈనెల 25వ తేదీ నుండి చత్తీస్ గడ్ రాష్ట్రంలో జరుగుతున్న జాతీయస్థాయి జూనియర్ బాలికల ఫుట్బాల్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ కు తెలంగాణ రాష్ట్ర జట్టు తరుపున అమూల్య,రూప, అక్షర లు ఎంపికైనారని ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు బండారు ప్రసాద్,ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు తెలిపారు. ముగ్గురు క్రీడాకారిణీలు అప్పాజీపేట జ్యోతిబాపూలే బాలికల మోడల్ హైస్కూల్ నందు 10వ తరగతి చదువుతున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ అరుణకుమారి వ్యాయామ ఉపాధ్యాయులు మమత,ధనలక్ష్మి,ఉపాధ్యాయులు అందించి సహకారంతో క్రీడాకారిణులు ఫుట్బాల్ క్రీడలో రాణిస్తున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ పక్షాన తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

హాస్పిటల్ లో ఫైర్ సేఫ్టీ పై అధికారులతో సమీక్ష సమావేశం మంత్రి దామోదర్

హైద్రాబాద్,అన్వేషనేత్రం:

ప్రభుత్వ,ప్రైవేట్ హాస్పిటళ్లలో ఫైర్ సేఫ్టీపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష అన్ని హెల్త్ ఫెసిలిటీస్‌లో ఫైర్ సేఫ్టీ ఆడిట్‌పై అధికారులతో చర్చ హాస్పిటళ్లలో ఫైర్ సేఫ్టీ ప్రమాణాల అమలు, లోపాల గుర్తింపు, సరిదిద్దే చర్యలపై సమీక్ష ప్రభుత్వ హాస్పిటళ్లలో ఫైర్ సేఫ్టీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఫైర్ సేఫ్టీ ఆడిటింగ్ కూడా రెగ్యులర్‌గా చేపిస్తున్నామని మంత్రికి వివరించిన ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు ఇప్పటికే నిర్వహించిన ఫైర్ ఆడిట్లలో గుర్తించిన అంశాలు, తీసుకున్న చర్యలపై సమీక్షిస్తున్న మంత్రి ఫైర్ సేఫ్టీ లోపాలు ఉన్న చోట తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు..సమావేశంలో స్పెషల్ సీఎస్ నవీన్ మిట్టల్, ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఫైర్ సేఫ్టీ డిపార్ట్మెంట్ డీజీ విక్రమ్ సింగ్ మాన్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, హెల్త్, ఎనర్జీ, ఆర్ అండ్ బీ, తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

హోదా గొప్పది కాదు ఆ హోదాతో ప్రజలకు చేసే సేవ గొప్పది..ప్రజలతో నడిచే అడుగు ప్రజల కోసం ఆలోచించే మనసు

ప్రజల సమస్యలపై స్పందించే నాయకత్వం...
ప్రజాసేవలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు ప్రజల నమ్మకమే బలం
ప్రజాసేవే లక్ష్యం
ప్రజల కోసం నిరంతరం ముందుకు సాగే నాయకత్వం

మన గుత్త సుఖేందరేడ్డీ

రాజశేఖర్ మృతదేహానికి నివాళు లర్పించిన మందకృష్ణ మాదిగ

హైద్రాబాద్ అన్వేషనేత్రం:

వైసీపీ అధికార ప్రతినిధి,మాజీ లిడ్ క్యాప్ చైర్మన్,మాదిగ సామాజిక వర్గానికి చెందిన నేత, కాకుమాను రాజశేఖర్ గురువారం ఉదయం మరణించడం జరిగింది. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని ఎల్బీ నగర్ లో డాక్టర్ కాలనీ లో వారి నివాసానికి వెల్లి కాకుమాను రాజశేఖర్ భౌతిక దేహానికి ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పూలమాల వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి సతీమణిని ఓదార్చారు. కుటుంబ సభ్యులతో మరియు బందు మిత్రులతో రాజశేఖర్ తో ఉన్న అనుబంధం గురించి పంచుకున్నారు.

భక్తిశ్రద్ధలతో వినాయకుడి శోభాయాత్ర

తాటికోల్ శివాజీ నగర్‌లో గణనాథుడి శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

ప్రజలతో కలిసి సందడి చేసిన ఎమ్మెల్యే.. ఘనంగా సాగిన నిమజ్జన వేడుకలు

దేవరకొండ,అన్వేషనేత్రం సెప్టెంబర్ 24:

దేవరకొండ మండలం తాటికోల్ గ్రామంలోని శివాజీ నగర్ యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయకుడి శోభాయాత్రలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. గణనాథుడి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావం, సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని, యువత ఉత్సవాల నిర్వహణలో క్రమశిక్షణతో వ్యవహరించాలని సూచించారు. శివాజీ నగర్ యూత్ సభ్యులు ఎంతో ఉత్సాహంగా నిర్వహించిన శోభాయాత్రలో ఎమ్మెల్యే పాల్గొనడంతో యువత, స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. డప్పు వాయిద్యాలు, భక్తుల నినాదాలతో శోభాయాత్ర ఉత్సాహంగా సాగింది. యువతకు ఎమ్మెల్యే అభినందనలు వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. ఉత్సవాల నిర్వహణలో యువత చూపుతున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలంపల్లి నర్సింహా, మారుపాకుల సురేష్ గౌడ్, హన్మంత్ వెంకటేష్ గౌడ్, లోకాసాని శ్రీధర్ రెడ్డి, చల్లమల్ల విజయ్, హనుమంతు సాయి చంద్ర గౌడ్, సురేష్, గౌని సత్యనారాయణ, జూలూరి రేణు గౌడ్, ఎరుకల లక్ష్మీనారాయణ, సామల రవి, జూలూరి గిరి, గడుసు మల్లేష్, ఎరుకల అశోక్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, శివాజీ నగర్ యూత్ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలు,ఆనందోత్సాహాల నడుమ గణనాథుని నిమజ్జనం ఘనంగా జరిగింది. విఘ్నాలను తొలగించి,ప్రతి ఇంటా సుఖశాంతులు,
సంతోషాలు నింపాలని ఆ గణేశుడిని ప్రార్థిస్తూ...గణపతి బప్పా మోరియా...!మళ్ళీ రావయ్యా గణరాజా వేముల వీరేశం ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసన సభ్యులు.

నిన్న నా పుట్టినరోజు సందర్భంగా మానకొండూరు ఎమ్మెల్యే, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సార్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది
థాంక్యూ సార్ ఫర్ యువర్ విషెస్ అండ్ ఫర్ బ్లెస్సింగ్.

ఓటు చోరీకి పాల్పడుతూ ఎన్నికల కమిషన్‌ను బీజేపీ ఏజెంట్ సంస్థగా మార్చిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను తక్షణమే అరెస్ట్ చేయాలి

యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి గారు డిమాండ్

జనగాం,అన్వేషనేత్రం సెప్టెంబర్ 24:

యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయభాను చిబ్ ఆదేశాల మేరకు జ్ఞానేష్ కుమార్ ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర సహాయ ఇన్‌చార్జ్ కె.ఆర్. భవ్య గారితో కలిసి యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా శివచరణ్ రెడ్డి మాట్లాడుతూ.. ఎలక్షన్ కమీషన్ ఎస్.ఐ.అర్ పేరుతో దాదాపు దేశవ్యాప్తంగా 13 కోట్లకు పైగా ఓటర్ల పేర్లు డ్రాఫ్ట్ ఓటర్ జాబితాల నుంచి తొలగించి బీజేపీ గెలుపుకు పరోక్షంగా సహకరిస్తున్నారని విమర్శించారు. ఈ వ్యవహారంపై ఎన్నికల కమిషన్‌లోని సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ బీజేపీ ఏజెంట్‌గా మారి ఓట్లను తొలగిస్తూ బీజేపీకి లబ్ధి చేకూరుస్తున్నారని విమర్శించారు.
అంతేకాకుండా ఫామ్-6లో కొత్త నిబంధనలు చేర్చి, ఎన్నికల కమిషన్‌ను బీజేపీ జేబు సంస్థగా

మార్చి ఓటు చోరీకి పాల్పడుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. తక్షణమే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను అరెస్ట్ చేయాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు క్రాంతి కుమార్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు అల్వాల కార్తీక్, చంద్రిక గౌడ్, ఉపాధ్యక్షులు కమలాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు మహేశ్, బాబా, సంపత్, నియోజకవర్గాల అధ్యక్షులు రాజేష్ నాయక్, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

ఆట



భారత్ గెలుపు జోరు

సమర్‌కండ్: చెస్ ఒలింపియాడ్‌లో భారత జట్ల జోరు కొనసాగుతోంది. ఆరో రౌండ్‌లో ఓడిన పురుషుల జట్టు వెంటనే గెలుపు బాట పట్టింది. బుధవారం జరిగిన ఏడో రౌండ్‌లో భారత్ 2.5–1.5 తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించింది. అర్జున్ గేమ్ డ్రా అయి నిహాల్ ఓడినా.. గుకేశ్, ప్రజ్ఞానంద తమ గేముల్లో గెలిచి జట్టుకు విజయం అందించారు. కోనేరు హంపి నేతృత్వంలోని అమ్మాయిల జట్టు 3.5–0.5 తేడాతో జర్మనీని చిత్తు చేసింది.

మన బంగారం

పసిడి కాంతులు పంచిన మహిళల క్రికెట్ జట్టు

ఆసియా క్రీడల్లో భారత్‌కు తొలి స్వర్ణం

బ్యాడ్మింటన్, వుషూలో పతకాలు ఖాయం

టీటీ జట్ల నిష్క్రమణ

హర్మన్‌ప్రీత్ కౌర్ సేన సత్తాచాటడంతో ఆసియా క్రీడల తాజా ఎడిషన్‌లో భారత్ స్వర్ణ కాంక్ష తీరింది. తొలి రెండ్రోజుల పాటు షూటర్లు రజత మెరుపులు మెరిపించగా.. ఒకరిద్దరు పసిడికి చేరువగా వచ్చినా దక్కని బంగారం.. అమ్మాయిల ఆటకు ఫిదా అయి వారి చెంతకు చేరింది. రెండు రోజులూ పతక గురి పెట్టిన షూటర్లకు మూడో రోజు నిరాశే ఎదురైంది. వుషూతో పాటు బ్యాడ్మింటన్‌లో అబ్బాయిల జట్టు సెమీస్ చేరి పతకం ఖాయం చేసుకోగా అమ్మాయిలు క్వార్టర్స్‌లోనే నిష్క్రమించారు. హాకీలో భారత జైత్రయాత్ర కొనసాగుతుండగా టేబుల్ టెన్నిస్ జట్ల కథ క్వార్టర్స్‌లోనే ముగిసింది.

మీరాబాయి చానుకు రజతం

ఆసియాడ్ వెయిట్‌లిఫ్టింగ్‌లో 28 ఏండ్ల నిరీక్షణకు తెర

ఐదో రోజు భారత్‌కు 5 పతకాలు

మణిపూర్ మణిదీపం మీరాబాయి చాను మళ్లీ మ్యాజిక్ చేసింది. ఆసియా క్రీడల వెయిట్‌లిఫ్టింగ్‌లో 28 ఏండ్ల పతక నిరీక్షణకు తెరదించుతూ చాను చారిత్రక రజతంతో మెరిసింది. షూటింగ్‌లో స్కీట్ జట్టు, బ్యాడ్మింటన్‌లో పురుషుల జట్టు, సాఫ్ట్ టెన్నిస్‌లో జై మీనా కాంస్య పతకాలు గెలిచారు. వుషులో రోషిబినా దేవి ఫైనల్ చేరి స్వర్ణ ఆశలు సజీవంగా నిలిపినా.. భారీ అంచనాలున్న స్టార్ షూటర్లు మను భాకర్, ఇషా సింగ్ తీవ్రంగా నిరాశపరిచారు. నగోయా (జపాన్): భారత స్టార్ లిఫ్టర్, ఒలింపిక్ మెడలిస్ట్ మీరాబాయి చాను మరో అరుదైన ఘనత సాధించింది. తన కెరీర్‌లో లోటుగా ఉన్న ఆసియా క్రీడల పతకం అందుకుంది. మెగా గేమ్స్‌లో భారత్‌కు 28 ఏండ్లుగా అందని ద్రాక్షగా ఉన్న వెయిట్ లిఫ్టింగ్ మెడల్‌ను 'ఎత్తు'కొచ్చింది. 2014 నుంచి ఈ మెగా క్రీడల్లో పతక బోణీ కొట్టాలని ఎదురుచూస్తున్న మీరాబాయి 12 ఏండ్ల పోరాటం తర్వాత ఎట్టకేలకు తన కల నెరవేర్చుకుంది. బుధవారం జరిగిన మహిళల 49 కేజీల కేటగిరీలో మీరా మొత్తం 198 కేజీలు ఎత్తి రెండో స్థానంలో నిలిచి రజత పతకాన్ని సాధించింది. 1998లో కరణం మల్లేశ్వరి సాధించిన రజతం తర్వాత ఆసియాడ్ లిఫ్టింగ్‌లో భారత్‌కు తొలి పతకం ఇదే కావడం విశేషం. 'ఈ పతకంతో కల నిజమైంది. నా జీవితం పరిపూర్ణమైంది' అని విజయం అనంతరం మీరాబాయి సంతోషం వ్యక్తం చేసింది.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక



సినిమా
CINEMA

ఘనంగా ప్రారంభమైన "ఆదివారం" చిత్రం

జెఎస్ఆర్ క్రియేషన్స్ 999 బ్యానర్ పై సుబ్రమణ్యం చిగురుపాటి రచన దర్శకత్వంలో జెఎస్ రాజా రెడ్డి నిర్మాతగా ప్రారంభమైన చిత్రం ఆదివారం. ఈ చిత్రానికి సాకేత్ సినిమాటోగ్రఫీ బాధ్యతను చేపట్టగా ఎస్ఎస్ వెంకటేష్ సంగీతం అందిస్తున్నారు. దువ్వరపు వెంకటేష్ ఎడిటర్ గా పని చేయనున్న ఈ చిత్రంలో రఘు తేజ, సునీల్, తార, ఝాన్సీ ప్రముఖ పాత్రలు పోషిస్తుండగా విలాస్, అశోక్, సయ్యద్ మెహబూబ్ భాషా తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. హైదరాబాద్ లోని ఫిలిం ఛాంబర్ లో పూజా కార్యక్రమాలతో ఈ చిత్ర ప్రారంభం కాగా ప్రముఖ సినీ నిర్మాత కెఎస్ రామారావు గారు, రామ సత్యనారాయణ గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సినిమాకు స్క్రిప్ట్ నిర్మాత జెఎస్ రాజారెడ్డి గారు దర్శకుడు సుబ్రమణ్యం గారికి అందచేయగా కెఎస్ రామారావు గారు క్లాప్ కొట్టారు, రామ సత్యనారాయణ గారు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా రామ సత్యనారాయణ మాట్లాడుతూ... "దర్శకుడు నాకు ఎంతోకాలం నుండి పరిచయం ఉంది. గతంలో కూడా కొన్ని సినిమాలు చేశాడు. కంటెంట్ ఉంటే చిన్న సినిమాలను ప్రేక్షకులు బాగా ఆదరిస్తారు. ఈ చిత్ర బృందం అందరికీ ఆల్ ది బెస్ట్. నెల్లూరు నుండి వచ్చిన ఈ దర్శకునికి, అలాగే కొత్త నటీనటులకు మంచి విజయం రావాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాకు నా పూర్తి సహకారం ఉంటుంది. ఈ సినిమా ప్రారంభానికి వచ్చి ఆశీర్వాదాలు ఇచ్చిన కెఎస్ రామారావు గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ సినిమా దర్శకుడు జాగ్రత్తగా పూర్తి చేయాలని, మంచి పబ్లిసిటీ చేసి ప్రేక్షకులకి తీసుకుని వెళ్లాలని కోరుకుంటున్నాను. చిత్ర బృందం అందరికీ మరోసారి ఆల్ ది బెస్ట్" అన్నారు.

దర్శకుడు సుబ్రమణ్యం చిగురుపాటి మాట్లాడుతూ... "మా చిత్ర ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్య అతిథులు కెఎస్ రామారావు గారికి, రామ సత్యనారాయణ గారికి, మీడియా వారికి థాంక్స్. మాకు సపోర్ట్ ఇచ్చిన నిర్మాతకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. మా సినిమాకు అందరూ సపోర్ట్ ఇవ్వాలని కోరుకుంటున్నాను. ఒక దర్శకునికి ఎటువంటి సపోర్ట్ ఇవ్వాలో అలా సపోర్ట్ చేశారు" అన్నారు.

జెఎస్ రాజారెడ్డి మాట్లాడుతూ... "నాకు సినిమా అంటే కొత్త కాదు. గతంలో రచనారంగంలో, ఆర్టిస్ట్ గా సినిమాలో చేశాను. గతంలో ఎన్ని హారర్ సినిమాలు వచ్చినప్పటికీ ఈ సినిమా పూర్తిగా కొత్తగా ఉంటుంది. ఈ సినిమాను ప్రేక్షకుల్లోకి తీసుకుని వెళ్ళి, సినిమాను మంచి విజయం చేసే ప్రయత్నం చేస్తాము. ప్రేక్షకులు సినిమాకు సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నటుడు తేజ మాట్లాడుతూ... "నన్ను గుర్తించి నాకు ఈ సినిమాలో నటించేందుకు అవకాశం ఇచ్చిన దర్శకునికి థాంక్స్. ఈ సినిమా చాలా కొత్తగా ఉండబోతుంది. సినిమా కోసం దర్శక నిర్మాతలు చాలా కష్టపడి ప్యాషన్ తో ఈ సినిమాను చేస్తున్నారు. నా తోటి నటీనటులకు ఆల్ ది బెస్ట్" అన్నారు.

నటి తారా మాట్లాడుతూ... "నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్. సినిమాలో నా బెస్ట్ ఇస్తాను. ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ మరోసారి థాంక్స్" అన్నారు.

నటుడు సునీల్ మాట్లాడుతూ... "నాకు అవకాశం ఇచ్చినందుకు దర్శక నిర్మాతలకు థాంక్స్. నాకు సినిమా అంటే పిచ్చి. సినిమాలో నా బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇస్తాను. అందరూ ఆదరించవలసిందిగా కోరుకుంటున్నాను" అన్నారు.

అనిల్ రావిపూడి క్లాప్ తో 'పెద్దగట్టు జాతర' మూవీ ప్రారంభం

ఆర్‌కే రెడ్డి ఫిల్మ్స్ ప్రొడక్షన్ నెం.1గా తెరకెక్కనున్న కొత్త చిత్రం 'పెద్దగట్టు జాతర' గ్రాండ్‌గా ప్రారంభమైంది. ఈ చిత్రంతో విరాన్ష్ హీరోగా డెబ్యూ చేస్తున్నారు. ఎ. రామ కృష్ణ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. విజయ్ కుమార్. సి.హెచ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ రోజు చిత్రం బృందం ఘనంగా ప్రారంభోత్సవం నిర్వహించింది. ముహూర్తపు సన్నివేశానికి హిట్ మెషీన్ అనిల్ రావిపూడి క్లాప్ కొట్టి సినిమా టైటిల్‌ను రివీల్ చేశారు. శివలెంక కృష్ణ ప్రసాద్ స్క్రిప్ట్‌ను చిత్ర బృందానికి అందించారు. దేవి శ్రీ గురూజీ కెమెరా స్విచ్ ఆన్ చేశారు.

పలువురు సినీ ప్రముఖులు, యూనిట్ సభ్యులు ఈ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ చిత్రంలో దేవి ప్రసాద్, మీనా కుమారి, సత్యకృష్ణ, సురేఖా వాణి, అజయ్ ఘోష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి నాగార్జున డీఓపీ, గిరీష్ దేవాంగ్ ఆర్ట్ డైరెక్టర్ గా పని చేస్తున్నారు.

నటీనటులు: విరాన్ష్, దేవి ప్రసాద్, మీనా కుమారి, సత్యకృష్ణ, సురేఖా వాణి, ప్రభాకర్ (బాహుబలి), ధన్‌రాజ్, తాగుబోతు రమేష్, అజయ్ ఘోష్, నాగమహేష్, బలగం రమేష్, లౌక్య

"రణబాలి" మూవీ నుంచి 'ఏందయ్య సామీ' లిరికల్ సాంగ్

విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న జంటగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ "రణబాలి". ఈ సినిమాకు రాహుల్ సంకృత్యన్ దర్శకత్వం వహిస్తున్నారు. టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై "రణబాలి" సినిమాను ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ హ్యూజ్ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. అక్టోబర్ 16న విజయదశమి పర్వదినం సందర్భంగా "రణబాలి" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ చిత్రం నుంచి 'ఏందయ్య సామీ..' ఫుల్ లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేశారు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీ..ఐదు భాషల్లో ఈ పాటను విడుదల చేశారు. "రణబాలి"లో విజయ్, రశ్మిక పెళ్లి వేడుక సందర్భంగా 'ఏందయ్య సామీ..' పాట చిత్రీకరించారు. 19వ శతాబ్దంలో పెళ్లి సందడి ఎంత సంప్రదాయంగా ఉండేదో 'ఏందయ్య సామీ..' పాటలో అందంగా రూపొందించారు. ఈ పాటను అజయ్ అతుల్ మెలోడియస్ గా కంపోజ్ చేశారు. రామజోగయ్య శాస్త్రి అద్భుతమైన లిరిక్స్ అందించగా, శ్వేతా మోహన్, అజయ్ గోగవలే మధురంగా పాడారు. 'ఏందయ్య సామీ..' పాట ఎలా ఉందో చూస్తే – 'ఏందయ్యా సామీ ఇట్ట గాస్తాందీ వెన్నెల, ఊపేస్తా ఉంది సిత్తరాలా ఉయ్యాలా, వీచే గాలికి అత్తరద్దిందెవ్వరు, మారే ఝామ్ముకి మందుపెట్టిందెవ్వరు,



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434